విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రజలను మోసం చేస్తున్న పాలకులు

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వాలను గద్దె దించాలని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్రకు స్వాగతం పలుకుతూ ఈ నెల 25న చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బస్సుయాత్ర పోస్టరును టి.తాతయ్య అవిష్కరించారు. స్థానిక ఏలూరురోడ్డులోని ఎస్టీయూ కార్యాలయంలో ఆదివారం నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో విశాఖ నుండి తిరుపతి వరకు సీపీఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్ర పోస్టరు తాతయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికార పార్టీలు సంక్షేమ పథకల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలు అవసరమైన నిత్యావసర వస్తువులను కొనలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్మికులు కర్షకులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను తొలగిస్తున్నారని తాతయ్య ద్వజమెత్తారు. బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 25న చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కార్యదర్శి సి.హెచ్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎం.విజయకుమార్, నాయకులు గుడిపూడి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్ర జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య పిలుపునిచ్చారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో పెడన నియోజకవర్గ కార్యదర్శి పేరిశెట్టి ఉమాకాంతం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా ఇంచార్జ్ కార్యదర్శి తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధి విధానాలు చర్చించారు. అందిన కాడికి అప్పులు తెచ్చి అంతో ఇంతో సంక్షేమ పథకాలు ఖర్చు చేసి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అనంతరం సీపీఐ ప్రచార జాత బస్సుయాత్ర గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్టా హేమసుందర్‌రావు, పెడన మండలం కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య, బల్లగురు, గూడూరు మండల నాయకులు, ఊటుకూరు చినమయలింగం, బల్ల మల్లికార్జునరావు కోటిలింగం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : ఈనెల 22వ తేదీన గన్నవరంలో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని, పెడన పట్టణం నుండి ఎక్కువమంది పాల్గొనేలా కృషి చేయాలని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు ఎక్కువగా సమీకరించి యువగళం పాదయాత్రలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రజలు, పార్టీ నేతలు ఘనంగా లోకేష్ కి స్వాగత నీరాజనాలు పలికారని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ పూల బాబు, చందన నారాయణరావు, వెలికట్ల ప్రసాద్,హామీదుల్ల (గుజరాల్) పరసా. సూర్యనారాయణ, పరసా. జితేంద్ర, కమ్మగంటి వెంకటేశ్వరరావు, కుర్షిద్ బేగం, తమ్మా. భీమయ్య, దాదా, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దాదా సాహెబ్ ఆధ్వర్యంలో రైతు బజార్ ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మన భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, పిసిసి సెక్రెటరీ మొహమ్మద్ దాదా సాహెబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలను సాంకేతిక రంగానికి భారతదేశానికి చేసిన సేవలను ఆయన కొరియాడారు. మనదేశానికి కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానానికి తీసుకువచ్చిన మహానుభావుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఫిరోజ్ బేగ్ ,పేడన అసెంబ్లీ ఇన్చార్జి సుధాకర్‌రావు, పామర్రు ఇంచార్జి పెదపూడి దిలీప్, విజయవాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ యు. జోసఫ్ , గన్నవరం ఎన్టీఆర్ జి.షేక్ జాన్‌బాషా, గన్నవరం మండల అధ్యక్షుడు రౌతు రాంబాబు అధ్యక్షుడు కొడమంచిలి చంద్రశేఖర్ టౌన్ అధ్యక్షులు డాక్టర్ అప్పారావు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రొత్సహించండి : పిన్నమనేని బాబ్జీ

విశాలాంధ్ర-గుడివాడ : అనారోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం, ఆరోగ్యన్ని రక్షించుకునే వారి కోసం ప్రతేకంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టు ఉపయోగ పడుతుందని గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. ఆదివారం ఏలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టును బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసిన అల్పాహారం(టిఫిన్)ను ఆరోగ్యం ఎంతో బాగుంటుందన్నారు. వ్యాపారంలో అనుభం కల్గిన రాధ, రాములు ఇలాంటి హోటల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి కోదండరామయ్య, పాలడుగు నానారావు, పైడిముక్కల వంశీ, రేమల్లి నీలాకంత్, తిరువీధి సుబ్బారావు, టి.ప్రవీణ్‌జయకర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో 51 మంది చేనేత కార్మికులకు వివిధ రకాలైన చేనేత పనిముట్లను క్లస్టర్ రెండవ విడతలో భాగంగా ఆదివారం చైర్‌పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ మేరకు పెడన పట్టణంలో గల 6 వ వార్డు వీరభద్రపురం నందు శ్రీ చౌడేశ్వరి చేనేత సహకారం సంఘ కార్యాలయంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిన అచ్చులు, ఊసలు, నాడులు, రాట్నం తదితర సామాగ్రిని 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వ అందిస్తుందని ఆమె తెలిపారు. సొసైటీలోని కార్మికులందరూ ఈచేనేత పనిముట్లును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ నోడల్ అధికారి కె.సూరిబాబు, శ్రీ చౌడేశ్వరి సహకార సంఘం ప్రెసిడెంట్ పిచ్చుక వెంకట కోట సుబ్బారావు, మేనేజర్ పిచ్చుక. శివరామకృష్ణ, వైసిపి నాయకులు కోడూరి శ్రీనివాసరావు, యువ నాయకుడు కటకం నాగ కుమార్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

వానపాములలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల కళ్యాణ మండపంలో ఆదివారం అన్ని వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం మార్పు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆ ట్రస్ట్ అధినేత రావూరి సాదిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గ్రామ మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 65 మంది వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందినట్లు సాదిక్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత, రావూరు సునావ్, మహాలక్ష్మి, రావూరి పెద్ద కోటేశ్వరరావు, రావురి చిన్న కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జైస్ అత్యాధునిక సాంకేతికతో మెరుగైన దృష్టి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జైస్ మెడికల్ టెక్నాలజీ, డ్రైవింగ్ పురోగతి, సమర్థత, ఆరోగ్య సంరక్షణ సాంకేతికతను పొందేందుకు కట్టుబడి ఉంటూ, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి వైద్యులకు మద్దతునిస్తుంది. అద్భుతమైన, కనిష్టంగా ఇన్వాసివ్ దృష్టి దిద్దుబాటు ప్రక్రియగా, జైస్ స్మైల్ విధానాలు భారతీయ మార్కెట్లో వేగంగా అభివృద్ధి చెందాయి. జైస్ స్మైల్ అనేది లేజర్ కంటి శస్త్రచికిత్సలో ఒక తీవ్రమైన మార్పును సూచిస్తుంది. రోగులకు మయోపియా, ఆస్టిగ్మాటిజం వంటి సాధారణ దృష్టి సమస్యలకు నమ్మకమైన, కచ్చితమైన పరిష్కారాన్ని ఇది అందిస్తుంది.

డాక్టర్ రెడ్డీస్ బ్రాండ్ అంబాసిడర్ గా సునీల్ గవాస్కర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ప్రముఖ అంతర్జాతీయ ఔషధ కంపెనీ అయిన డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్, తమ టెన్షన్ మత్ లో- ఒత్తిడి తీసుకోవద్దు ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ గా క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ ను ఎంపిక చేసుకున్నట్లు వెల్లడించింది. హైపర్టెన్షన్, దాని లక్షణాలు, కారణాల గురించి అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవితం కోసం రక్తపోటును సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని సూచించడం ఈ ప్రచారం లక్ష్యంగా చేసుకుంది. రక్తపోటు నియంత్రణకు సంబంధించి అభిప్రాయాన్ని మార్చడానికి డాక్టర్ రెడ్డీస్ ఈ సహకారం లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు, ప్రమాదంలో ఉన్నవారికి ఈ ప్రచారం ప్రయోజనం చేకూరుస్తుంది.

రాయల్ స్టాగ్ ..బూమ్‌బాక్స్ మొహబ్బత్ మూడో ఒరిజినల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వయాకామ్18 సహకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్‌హాప్ ప్రవాహంతో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్‌కు శ్రీకారం చుడుతూ తరాలు నిలిచిపోయే ఒరిజినల్ సౌండ్‌ను రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ తీసుకువస్తోంది. ఈ ఆధునిక యుగపు యువ ప్రేక్షకులు ఉత్తేజకరమైన కొత్త సంగీత స్వరూపాలను అన్వేషించడానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. 'లివింగ్ ఇట్ లార్జ్' స్ఫూర్తిని అందిపుచ్చుకొని మణిపాల్, భువనేశ్వర్, పూణే, ఇండోర్, డెహ్రాడూన్‌లోని వేలాది మంది సంగీత ప్రియులను తనదైన ప్రత్యేక అనుభూతి ద్వారా ఆకట్టుకున్న రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ఒరిజినల్ మ్యూజిక్ వీడియోలతో తదుపరి దశలోకి ప్రవేశించనుంది. విడుదల చేస్తున్న మూడో ఒరిజినల్ మ్యూజిక్ ట్రాక్ మ్యూజిక్ మ్యాస్ట్రో, అమిత్ త్రివేది, జస్లీన్ రాయల్, స్పంకీ రాపర్ స్లోచీటా మధ్య ప్రత్యేకమైన సహకారంతో రూపుదిద్దుకుంది.

గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 విక్రయాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్ 'మేడ్ ఇన్ ఇండియా' ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 విక్రయాలు ప్రారంభం అయ్యాయి. గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, తన సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్ పరికరం కాగా, జెడ్ ఫోల్డ్5 అనేది పెద్ద స్క్రీన్‌తో అల్టిమేట్ పవర్‌హౌస్‌గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను అందిస్తుంది. ఇప్పుడుగెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 రెండింటికీ భారతదేశంలో చక్కని డిమాండ్‌ను చూశాయి. మొదటి 28 గంటల్లో ఒక లక్ష మంది వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు.

కొత్త కియా సెల్టోస్ కు భారీ బుకింగ్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సెగ్మెంట్ అత్యధిక మొదటి రోజు బుకింగ్లను రికార్డ్ చేసిన తర్వాత, కొత్త సెల్టోస్ ఇప్పుడు కేవలం ఒక నెలలో 31,716 బుకింగ్ లను సాధించిందని కియా ఇండియా ప్రకటించింది. అత్యంత ఎదురుచూస్తున్న ఎస్యువి కియా సెలోస్కో కోసం ప్రీ-బుకింగ్లు 14 జూలై 2023న రూ 10.89 లక్షల నుండి రూ 19.99 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) మధ్య ఆకర్షణీ యమైన ధరతో ప్రారంభమయ్యాయి. సెల్టోస్ భారతదేశంలో కియాను స్థాపించిన ప్రధాన బ్రాండ్, మునుపటి వెర్షన్ 2019 నుండి ఇప్పటికే 5 లక్షల యూనిట్లకు పైగా విక్రయించబడింది. కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ టే-జిన్ పార్క్ మాట్లాడుతూ, న్యూ సెల్టోస్ సరికొత్త ట్రయి లేజర్గా నిలుస్తుంది, ఇందులో అధునాతన 17- ఫీచ ర్ అడాస్ అత్యంత శక్తివంతమైన ఇంజన్ ఉన్నా యన్నారు.

అధ్వానంగా రహదారులు!

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఏ రహదారి చూసిన గోతుల మయమే. దీనితో గోతులతో కూడిన రహదారులు ప్రమాద భరితంగా మారాయి. అయినా పాలకులు వీటి అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించడంతో ఈ ప్రభుత్వంలో రహదారులు ఎండమావేనా-? అనే అనుమానాలను ప్రజలు వెళ్లగక్కుతున్నారు. మండలంలో ఏ రహదారి చూసినా ఇదే పరిస్థితి కానవస్తుంది. ఇటీవల తరచుగా పడుతున్న వర్షాలతో ఆ గోతులు నీటిమయంగా మారటంతోపాటు మరింత పెద్దవిగా మారి ద్విచక్ర వాహనాలు పడిపోయి వాహనదారులు గాయాల పాలవటం సర్వసాధారణమైంది. వ్యాపార కేంద్రమైన కూచిపూడినికేంద్ర బిందువుగా చేసుకుని పెడసనగల్లువెళ్ళే రహదారి, పరిస్థితి చూస్తే వర్తక సంఘం కళ్యాణ మండపంవద్ద భారీ గోతులు దర్శనమిస్తాయి. వర్షం వస్తే మోకాళ్ళలోకి నీళ్లలో ఆ ప్రాంతంలో వెళ్లాల్సిందే. దీనితో ఆ కళ్యాణ మండపంలో శుభకార్యాలు చేసుకోవాలన్నా ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. బార్లపూడి మీదిగా కృష్ణాపురం వెళ్లే రహదారి పరిస్థితి దీనికి భిన్నంగా ఏమీ లేదు. కూచిపూడి సెంటరు నుంచి రామాలయం, నాట్య కళా పీఠం, ఓరియంటల్ హైస్కూల్. మీదుగా కోపరేటివ్ సొసైటీ దాటేంతవరకు వాహనదారులే కాదుపాద చారులు సైతం ప్రాణాలు అరచేతులో పెట్టుకోవాల్సిందే. ఏమరపాటుగా ఉన్నారంటే పడిపోవడం ఖాయం! ఆ ప్రాంతాలలో గోతులు ఎక్కడున్నాయో తెలియక ఇటీవలనే ద్విచక్ర వాహనదారులు సైతం పడి ప్రమాదాల పాలైన సంఘటనలు కోకొల్లలు. ఇదే బాటలో శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు వచ్చే విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. బార్లపూడి వెళ్లేరోడ్డు నుంచి బట్ల పెనుమర్రు వెళ్లే రహదారి పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. మొవ్వ రజక రామాలయం దగ్గర నుంచి నర్సంపాలెం మీదుగా బార్లపూడి వెళ్లే రహదారి, నిడుమోలు లాకుల నుంచి సూరసాని మాలపల్లి వెళ్లే రహదారి, మొవ్వ నుంచి పెదముత్తేవి మీదుగా కోసూరు వెళ్లే రహదారి, కారకంపాడు నుంచి పెదముత్తేవివెళ్ళే రహదారి, కాజనుంచి అయినంపూడి డ్రైన్ కాలవ కట్టపక్కగా మట్ల మాలపల్లి వెళ్లే రహదారి... ఒక్కటేమిటి ఆర్‌అండ్‌బిశాఖ ఆధ్వర్యంలో ఉన్న రహదారుల్లో అధిక శాతం పరిస్థితి ఇదేవిధంగా ఉంది. దీనికి తోడు అధికార పార్టీయే తర రాజకీయ పార్టీలు రహదారుల దుస్థితిపై విరుచుకు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు సామాన్యునికిసైతం ఉపయోగపడే రహదారుల దుస్థితిపై దృష్టి సారించి వాగ్దానాలకే పరిమితం అవ్వకుండా చేతలలో అభివృద్ధి చేసి చూపించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఆకాంక్షిస్తున్నారు.

పెనమలూరు సీఐపై సస్పెన్షన్ వేటు !

విశాలాంధ్ర-పెనమలూరు : మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో విఫలమయ్యారంటూ పెనమలూరు సిఐ పై సస్పెన్షన్ వేటు వేశారు. ఉన్నతాధికారులు మూడు రోజుల క్రితం జరిగిన రఫీ హత్య ఉదంతంతో కళ్ళు తెరిచిన ఉన్నతాధికారులు సీఐ కిషోర్‌బాబును బాధ్యుడిని చేస్తూ చర్యలు తీసుకున్నారు. పెనమలూరు సీఐగా నాలుగు నెలల క్రితం ఛార్జి తీసుకున్న కిషోర్ బాబు అతి తక్కువ కాలం పనిచేసిన పెనమలూరు సీఐగా నిలిచారు. కాగా రఫీ హత్య కేసులో నిందితులుగా ఉన్న 14 మందిని చాకచక్యంగా అదుపులో తీసుకున్న కొద్దిసేపటికే సిఐని సస్పెండ్ చేశారు.

పుస్తక గ్రంథం బహూకరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపకులు అధ్యక్షులు కొల్లూరి కార్యాలయంలో పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం, శ్రీనివాస కాలనీ, సూర్యాపేట, తెలంగాణ ప్రతినిధి, తెలుగు పండిట్ శీల అవిలేనుకు వారి గ్రంథాలయానికి రూ.లక్ష విలువైన గ్రంథాలను కొల్లూరి కనకవల్లి బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కందికొండ రవికిరణ్, ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయరాజు,పి ఆర్ ఒ డాక్టర్ బి.వసంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ కె.రాము, వైస్ ప్రెసిడెంట్ గుర్రం ఏడుకొండలు, సి హెచ్ సుబ్బయ్యలు పాల్గొన్నారు.

డేటా గోప్యత-అప్రమత్తతతో సైబర్ నేరాల నుంచి రక్షణ

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : డేటా (వ్యక్తిగత సమాచారం) గోప్యత, అప్రమత్తతతోనే సైబర్ నేరాల నుంచి మనల్ని మనం రక్షించుకోగలుగుతామని ప్రిన్సిపల్,కాలేజ్ ఆఫ్ లా అండ్ హెడ్, కె.ఎల్.యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.ఐ. పవన్ కుమార్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో చాంబర్ కార్యాలయంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు అధ్యక్షత వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ,సైబర్ స్పేస్ పరిధి,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్లెర్నింగ్ వంటి అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆసాంతం వివరించారు. డిజిటల్ క్రమశిక్షణ లేకపోతే ఫోన్ హాకింగ్, డేటా చోరీ జరగడం ద్వారా వచ్చే అనర్థాలను, పాస్వర్డ్ రక్షణ విధానం, వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ద్వారా ఫొటోస్, వాయిస్ కాల్స్ షేరింగ్ వల్ల వచ్చే ఇబ్బందులను ఇటీవల వెలుగు చూసిన సంఘటనలను సోదాహరణంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, విజయవాడ చాంబర్ పక్ష పత్రిక ఎడిటర్ డాక్టర్ ఎం.సి. దాస్ చాంబర్ సంయుక్త కార్యదర్శి ఈమని దాధరరావు,ప్రథమ ఉపాధ్యక్షులు పొన్నూరు రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : తూర్పు నియోజకవర్గంలోని 11వ డివిజన్ అధ్యక్షురాలు పాశం సుజాత , దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సూచనల మేరకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిసెట్టి వాసు చేతులు మీదుగాజన సైనికులకు సభ్యత్వ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు క్షేత్ర స్థాయిలో బలంగా పోరాడి రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేయాలని సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి అనిత , రామాయణపు కోటి,11వ డివిజన్ జనసైనికులు పాల్గొన్నారు.

శ్రీనగర్ ఇండియన్ ఆర్మీ హాస్పిటల్లో సీటీ స్కాన్ సెంటర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ కార్యకలాపాల అమలు విభాగం ఎన్ఎస్ఈ ఫౌండేషన్, శ్రీనగర్ లోని భారత సైన్యం యొక్క ప్రతిష్టాత్మకమైన 92 బేస్ హాస్పిటల్లో అత్యాధునిక సీటీ స్కాన్ వింగ్ ను సృష్టించింది. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎన్ఎస్ఈఐఎల్ ఎండీ అండ్ సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ సమక్షంలో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ సీటీ స్కాన్ వింగ్ ను ప్రారంభించారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆసుపత్రి సౌకర్యాల ఉన్నతీకరణకు ఎన్ఎస్ఈ ఫౌండేషన్ ఈ సదుపాయాన్ని అందించినందుకు సంతోషిస్తున్నామని అన్నారు.

శ్రీ దేవి కరుమూరి అమ్మన్ శక్తి పీఠంలో హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్‌రాయ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ చనమోలు బ్రిడ్జీ సమీపంలోని శ్రీదేవి కరుమూరి అమ్మన్ శక్తి పీఠంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్.మానవేంద్రనాథ్ రాయ్ ఆదివారం ప్రత్యేక హోమంలో పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం అయన చేతులు మీదుగా వన దుర్గా శూలినీ దుర్గా సహిత శ్రీ మహా ప్రత్యంగిర హోమం నిర్వహించారు. తొలుత శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కరుమారి దాసు, జ్ఞానేశ్వర్, శక్తి పీఠం పూజారులు హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్ మానవేంద్ర నాథ్ రాయ్ కి పీఠం సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఈ హోమం పాల్గొన్నారు. న్యాయమూర్తికి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆశీర్వచనాలు అందించారు. లోక కళ్యాణార్థం తాను ఈ హోమం జరిపించానని ఆయన తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాతృ దేవో భవ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శీలం భవాని రెడ్డి జన్మదిన సందర్భముగా అన్నదానం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి,ఆశ్రమం లో మొక్కలు నాటి, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కార్యదర్శి కొండా య గుంట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు,శివ ప్రసాద్ రెడ్డి,హేమంత రావు,సింగం శెట్టి రాజ,ఆశ్రమ నిర్వాహకులు పి దుర్గా,ప్రమీల,సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

దివిసీమ మెట్ట రైతుల వ్యవసాయం ప్రశ్నార్థకం

విశాలాంధ్ర అవనిగడ్డ : దివిసీమ ప్రాంతంలోని నదీ పరివాహక ప్రాంతాల్లోని లంక భూములలో వ్యవసాయం రైతులకు ప్రశార్థకంగా మారింది. దివిసీమ పులిగడ్డ నుండి కృష్ణా కరకట్ట మరియు కృష్ణ నదికి మధ్యన సుమారు మామిడి , జామ తోటలతో పాటు మరో 3 ఎకరాలకు పైగా మెట్ట భూమి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నది. పూర్వీకులు వీటిలో అనేక ప్రాంతాల్లో బోర్లు వేయడంతో వాటి ద్వారా తాగునీరు రావడంతో కూరగాయల పంటలతో పాటు అరటి, పసుపు, కంద, నిమ్మ చెరుకు తోటలు వేసి పసుపు పంట ఎకరానికి 2000 బస్తాల వరకు పండిన మెట్ట భూములు కాలక్రమేణా భూమిలో నీరు మారిపోవడం వలన ఊటలో మార్పులు వచ్చి పంటలు సైతం ఆసించిన స్థాయిలో దిగుబడులు రాని పరిస్థితులు నెలకొన్నాయి. భూమిలోని తీపి నీరు మారి కొన్ని చోట్ల చవ్వబడటం మరికొన్ని చోట్ల ఉప్పు నీరుగా మారిపోయాయి. దీనితో రైతులు కూరగాయలు వేయడం మానేసి జామ మామిడి నోట్లపై పెట్టుబడులు పెట్టారు. వాటికి కూడా కొన్ని ప్రాంతాల్లో త్రాగునీరు లేకపోవడంతో మామిడి తోట్లకు తెగుళ్ళు రావడం, పూత రాలిపోవడంతో దిగుబడులు బారీగా తగ్గాయి. భూమిలో ఉప్పు నీరు పోరగడం ద్వారా ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు చెబుతున్నారు.

దివిసీమలో నాలుగు ఎత్తిపోతల పథకాలు :

దివిసీమలో నాలుగు ఎత్తి పోతల పథకాలు ఉండగా అందులో పులిగడ్డ ఎత్తిపోతల పథకం కింద 534 ఎకరాల ఆయికట్టు అవనిగడ్డ ఎత్తిపోతల పథకం క్రింద 670 ఎకరాలు, బందలాయి చెరువు ఎత్తిపోతన పథకం క్రింద మరో 250 ఎకరాల ఆయకట్టు ఉండగా 1995 ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలను దక్షిణ చిరువోల్లంకలో ఏర్పాటు చేయగా 650 ఎకరాలకు పైబడి నీరు అందిస్తున్నాయి. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలు సరిగ్గా పనిచేయకపోవడంతో చివరి పొలం వరకు నీరు చేరడం లేదు. గతంలో దాతలు ముందుకు వచ్చి ఎత్తిపోతల పథకాలను మెయింట్‌నెన్స్ చేసుకునేవారు. ప్రస్తుతం నిర్వాహణ లోపంతో మంచినీరు లేక, ఉన్న బోరులో ఉప్పునీరు చేరి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. దివిసీమలో పూర్వం ఎంతో తీపి నీరు ఉండగా కాలక్రమేణా ఉప్పునీరుగా మారిపోవడానికి కారణం సముద్రజలాలు భూమిలోనికి చొచ్చుకురావడం కారణంగా పెద్దలు తెలుపుతున్నారు. తీర ప్రాంతం నుండి నడకుదురు వరకు ఉప్పునీటి ప్రభావం ఎక్కువ ఉంది. కృష్ణానదికి భారీగా వరదలు వచ్చినప్పటికి ప్రకాశం బ్యారేజీ తరువాత నీరు నిలబడకపోవడం వలన వరద తగ్గిన తరువాత పోటు రావడం వలన నడకుదురు వరకు భూమిలో, నదిలోకి సముద్రజలాలు చొచ్చురావడంతో తీపి నీరు ఉప్పునీరుగా మారాయని రైతులు తెలుపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దివిసీమలోని అన్నదాత భవిష్యత్తు అందకారం కాక తప్పదు. మూడు పంటలు పండే మెట్ట భూములు బీడుబారే ప్రమాదం ఉంది. మరో 10,15 సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో వ్యవసాయం చేసేవారు తోటలు సాగుచేసేవారంట అని చెప్పుకునే దుస్థితి దాపురించవచ్చు. ప్రభుత్వం కనీసం ఎత్తిపోతల పథకాలను బ్రతికిస్తే ఈ భూములను కూడా కొన్ని సంవత్సరాల పాటు రైతులు పంటలను పండించుకుని వ్యవసాయాన్ని పండగలా చేసుకునే అవకాశం ఉంది. ఈ దశగా ప్రభుత్వం అడుగులు వేయాలని దివి రైతాంగం కోరుతున్నారు.

9న జాతీయ లోక్‌అదాలత్

విశాలాంధ్ర-నందిగామ: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్న కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా ఇరుపక్షాలు హాజరు కావడం ద్వారా రాజీ కుదుర్చుకోవడానికి వీలు కల్పించడం ద్వారా ఖర్చు సమయం ఆదా చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ రాజీకి వీలున్న క్రిమినల్ కేసులు గాని బ్యాంకు ఎక్సైజ్ చెక్ బౌన్స్ కేసులు యాక్సిడెంట్లు కేసులు గాని దీని ద్వారా పరిష్కరించు కోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు సందేహాలకు నందిగామ పూర్తి ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికారిని సంప్రదించాలని తెలిపారు.

సెలవుల్లో తరగతులు

ఏఐఎస్ఎఫ్ నిరసన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగరంలోని నారాయణ, శ్రీచైతన్య తదితర కార్పొరేట్ కళాశాలల్లో ఆదివారం కూడా తరగతులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు మాచవరం లోని నారాయణ కళాశాలలకు చేరుకున్నారు. సెలవుపూట తరగతులు నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులతో మాట్లాడి, ఇళ్లకు పంపించేయాలని డిమాండ్ చేశారు. దీంతో నారాయణ కళాశాలల్లో విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు. సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణపై విద్యాశాఖ అధికారులు దృష్టిసారించి, చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి సెలవు దినల్లో తరగతులు నిర్వహించి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ర్యాంకుల వేటలో పడి విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. ర్యాంకులు సాధించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దీనికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా విద్యా శాఖ అధికారులు కనీసం పట్టించుకోవట్లేదని విమర్శించారు. కళాశాలలు తప్పనిసరిగా సెలవు దినాలు పాటించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఆదివారాలు తరగతులు నిర్వహిస్తే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అయ్యప్ప, రంజిత్, రాకేష్, శివ, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అత్యుత్సాహం

విద్యార్థి సంఘ నాయకుల పై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కాలేజీ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిరసన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకుల పై కేసులు కేసులు బనాయిస్తామని, రోడ్ల పై జండాలను పట్టుకొని వస్తే లోపల వేస్తామని హెచ్చరించి, దురుసుగా ప్రవర్తించారు.

ర్యాలీ, బహిరంగసభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17వతేదీ నుండి సెప్టెంబర్ 8వతేదీ వరకు బస్సు యాత్ర కొనసాగుతోందని సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు అన్నారు. ఈనెల 24వతేదీన స్కూటర్ ర్యాలీ, ధర్నా చౌక్‌లో బహిరంగ సభ జయప్రదం చేయాలని విజయవాడ 53వ డివిజన్‌లో ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజల పక్షాన నిలబడి అనునిత్యం గళం విప్పి ఉద్యమిస్తున్న సీపీఐ ప్రచార జాతా బస్సుయాత్రకు అడుగడుగున స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన తమ పార్టీ డిమాండ్లను వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకొని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, సొంత గనులు కేటాయించాలని భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదిక ఎత్తుతో నీటిని నిలవతో నిర్మించాలని ముందుగా నిర్వాసితులకు పరిహారం చెల్లించి పనులు చేపట్టాలని సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం నిధులు సమకూర్చాలని, అమరావతిని రాజధానిగా ఉంచి రైతులకు పరిహారం చెల్లించాలని, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరిగే దాడులు అరికట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృత పరిచి 200 రోజుల పని దినాలతో పాటు రోజుకు రూ.600 కూలీగా ఇవ్వాలనే తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

సంక్షోభంలో రవాణా

విజయవాడలో రెండోరోజు పాదయాత్రలో లోకేష్

విశాలాంధ్ర-విజయవాడ : వైసీపీ పాలనతో రవాణ రంగం సంక్షోభంలో పడిందని టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించటం జరుగుతుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర విజయవాడ నగరంలో రెడోవ రోజు ఆదివారం ఉత్సాహంగా సాగింది. విజయవాడ ఏ కన్వెన్షన్ విడిది కేంద్రం వద్ద ఆటో నగర్, రవాణా రంగం ప్రతినిధులు, కార్మికులతో ముఖాముఖీ సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. దేశంలో మొదటి ఆటోనగర్ విజయవాడ లో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆసియా లోనే ఇది అతి పెద్దదైన ఈ ఆటో నగర్‌లో ఎన్టీఆర్ చైతన్య రథం తయారైయిందని గుర్తు చేసుకున్నారు. ట్రాన్స్ పోర్ట్ రంగం జగన్ పాలన లో కుదేలు అయ్యిందన్నారు. గ్రీన్ ట్యాక్స్ పేరుతో వేధిస్తున్నారని, రూ.200 ఉన్న గ్రీన్ ట్యాక్స్ ని రూ.26,816 చేశారు. ఓవర్ లోడ్, ఓవర్ హైట్ పేరుతో జగన్ ప్రభుత్వం మమ్మల్ని దోచుకుంటుందని విమర్శించారు. కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్ పేరుతో ఏడాదికి రూ.60 అదనపు భారం పడుతుందన్నారు. ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని ఆదుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రవాణరంగం ప్రతినిధులు లోకేష్‌ను కోరారు. టీడీపీ అధికారంలో వచ్చిన తరువాత ఈ రంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు. టెక్నాలజీ చాలా స్పీడ్ గా మారుతుందని మెకానిక్స్ నైపుణ్య శిక్షణ ఇప్పిస్తాం, అవసర మైన పనిముట్లు కొనుగోలు చేసేందుకు సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు.

'పాపా'నికి బడిగట్టారు

- మురికి కాలువలో మగ శిశువు
- బియ్యం సంచిలో చుట్టి పడేశారు
- చనిపోయిన శిశువును గుర్తించిన పారిశుధ్య కార్మికులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నవమాసాలు మోసి పేగు తెంచుకుని పుట్టిన చిన్నారులకు ప్రేమను పంచే బదులు మృత్యుబడిలోకి విసిరేస్తున్నారు కొంత మంది కర్కశులు. మరి కొంత మంది ముళ్లకంచెలు, చెత్తకుప్పలు, నిర్మానుష్య ప్రాంతాల్లో వదిలేస్తున్నారు. కన్న బంధాన్ని ఎంతో సునాయసంగా తెంచేసుకుంటున్నారు. కళ్లు తెరవకుండానే ఆ పసి ప్రాణాలు శాశ్వత నిద్రలోకి జారిపోతున్నాయి.. ఈ విషాద ఘటన విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. టైలర్‌పేట కొండ ప్రాంతంలో మురికి కాలువలో బియ్యం సంచిలో చుట్టి ఉన్న చనిపోయిన మగ శిశువును పరిశుధ్య కార్మికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మగ శిశువును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మున్సిపల్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

24న విజయవాడలో సీపీఐ బస్సుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గాల దృష్టికి తీసుకువెళ్లడమే బస్సు ప్రధాన లక్ష్యమని సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రాహ్మం అన్నారు. పెనుగంచిప్రోలులోని సీపీఐ కార్యాలయంలో (కర్ల. లింగయ్య కళాభవన్) ఆగస్టు 24న విజయవాడలో జరిగే బస్సు యాత్ర గోడపత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 24వ తేదీన విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో జరుగు బస్సుయాత్రను జయప్రదం చేయాలని నియోజకవర్గం ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఆంబోజి శివాజీ, గద్దం శ్రీనివాసరరావు, కొత్తపల్లి పుల్లయ్య, కటారపు కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ వెండి తాపడానికి రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలోని అంకమ్మ వెండి తాపడానికి తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం మండలం ఏనుగుమహల్ గ్రామం శాంభవి పీఠాధిపతి మిరియాల శేషగిరిరావు శర్మ శ్రీ లక్ష్మీ దంపతులు అంకమ్మ వెండి తాపడం తయారికీ రూ.10 వేలు విరాళంగా ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావుకు ఆదివారం ఇచ్చారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తిరుపతమ్మకు బంగారు బిళ్ళలనల్ల పూసల దండ బహుకరణ

పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారికి గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామ వాస్తవ్యులు భావన హనుమంతరావు శివనందిని దంపతులు తిరుపతమ్మ అమ్మవారికి సుమారు 8 గ్రాముల బంగారు బిళ్ళలు గల నల్లపూసల దండ విరాళంగా ఇచ్చారు. వారికి అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బీరు సీసాతో దాడి...తీవ్రగాయలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : విజయవాడ వైఎస్సాఆర్ కాలనీలోని ఓ వ్యక్తి బీరు సీసాతో పొడిచి యువకుడిని తీవ్రంగా గాయపర్చాడు. ఈ ఘటన విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విజయవాడ రూరం మండలం నైనవరంకు చెందిన దుర్గాప్రసాద్ మర్బుల్ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. అంబాపురంకు చెందిన వినయ్‌తో కలిసి వైఎస్సాఆర్ కాలనీ సమీపంలోని ఓ బార్‌లో మద్యం సేవించారు. ఇద్దరికి బార్‌లో ఘర్షణ జరిగింది. బార్ నుండి బయటకు వచ్చాక వినయ్ బీరు సీసా పగలకొట్టి దుర్గాప్రసాద్ పై దాడి చేశాడు. తీవ్రగాయాలైన దుర్గాప్రసాద్‌ను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈఘటన సమాచారం అందుకున్న పోలీసులు వివరాలను సేకరించారు. ఈమేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వినయ్ పై పలు కేసులు ఉన్నాయి.

ఆరోగ్య హక్కు చట్టాన్ని తీసుకురావాలి

విశాలాంధ్ర-విజయవాడ : రాజ్యాంగం ప్రకారం ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించే హక్కు ఉన్నప్పటికీ, పేదవారికి సరైన వైద్యం అందక, వచ్చిన జబ్బులకు వైద్యం చేయించుకోలేక వైద్యానికి, మందులకు అయ్యే ఖర్చు పెట్టుకోలేక మరింత పేదవాడుగా మారుతున్న పరిస్థితి మన దేశంలో ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉందని. ఈ పరిస్థితి నుంచి బయట పడాలి అంటే తప్పక అందరికీ ఆరోగ్యం అందే విధంగా ఆరోగ్య హక్కు చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పి.వి.రమేష్ తెలిపారు. ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య హక్కు చట్టం' అనే అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.సాయి ప్రసాద్ అధ్యక్షత విజయవాడలోని ఎంబీ భవన్‌లో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యం అందాలంటే ఆరోగ్య బడ్జెట్ ముఖ్యమైనదని, ప్రస్తుతం ఉన్న జీడీపీలో 1.4% బడ్జెట్‌ను కనీసం 4% నికి పెంచాలన్నారు. డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, సబ్ సెంటర్‌ల పని విధానాన్ని పెంచే రకంగా చూడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల వసతి గృహాల్లో తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి హెల్త్ రిపోర్టులు తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాలు ఆరోగ్య హక్కు చట్టం అవసరం ఉందని దానిని వెంటనే చట్టం చేయాలని ప్రజారోగ్య వేదిక సూచనలను ప్రభుత్వం స్వీకరించాలని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మెడికల్ రెప్రజెంటేటివ్ యూనియన్, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ జీవి.రమణమూర్తి అన్నారు. ఆదివారం టాస్క్‌ఫోర్స్ కార్యాయలంలో నగరంలోని 202 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మానేసి మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయకూడదన్నారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ కె.శ్రీధర్ కుమార్, సి.హెచ్.నాగ శ్రీనివాస్, పి.మురళి కృష్ణ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : అభ్యుదయ యువ శక్తి సంఘం ఆధ్వర్యంలో స్థానిక సినిమాహాల్ సెంటర్ వద్ద ఆదివారం ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంనందు వైద్యులు చింతి రాల ఫ్లోరెన్స్ 80 మందికి కంటివైద్య పరీక్షలు నిర్వహించి 12 మందికి కంటి శుక్లములు, పోరలు ఉన్నవారిని విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెపామ్ ఆంథోని, సీహెచ్ బోసు, సిరి అప్టికల్స్ వెంపటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వంలో వణుకు

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాలతో వైసీపీ ప్రభుత్వంలో వణుకుపుట్టిందని టీడీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యాలు, దోపిడి, అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేకుండా పోయిందన్నారు. వేల మంది డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు రాక నానా ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎంతో కొంతమేర ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. నేడు ఆ దుస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

నైతికంగా మేమే గెలిచాం: సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు: వాపుని బలుపు అనుకోవడం మీ మూర్ఖత్వం అని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హితవు పలికారు. వీరులపాడు మండలం దాచవరం ఉప ఎన్నికలలో టీడీపీ మద్దతు దారు తోట రవి ఓటమి పై పార్టీ నాయకులతో కలిసి ఆదివారం దాచవరంలో సమీక్ష నిర్వహించిన అనంతరం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ చేసినవి ఏమి లేక మాఫియా లా సామాన్యులను బెదిరించి, నాలుగు రోజులలో బోర్లు, ఇంటి బిల్లులు క్లియరెన్స్ వంటి ప్రలోభాలకు గురి చేసారు.మీకు దమ్ముంటే మీరు చేసిన అభివృద్ధిపై ఓటు అడిగి గెలుపొందాలని అంతేకానీ బెదిరించో, మభ్యపెట్టో కాదని,మీకు దమ్ముంటే దాచవరం నుండి వెల్లంకి గ్రామానికి నెల రోజుల్లో రోడ్డు వేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మూడు సంవత్సరాలు గుర్తుకు రాని దాచవరం గ్రామ ప్రజలు నామినేషన్ వేసిన మరుక్షణం నుండి అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. 680 ఓట్లు ఉన్న ఈ చిన్న గ్రామంలో,చిన్న వ్యక్తి పై గెలుపు కోసం నాలుగు రోజులు పాటు నియోజకవర్గ నాయకులు ఇక్కడే వుండి మంతనాలు చేయటం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. మేము ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి గతంలో మేము అభివృద్ధి పనులు చేశామని మరొకసారి సర్పంచిగా మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి పనులు చేసి చూపెడతామని అభ్యర్థించామే తప్ప వైకాపా నాయకుల వలే ఎవరిని బెదిరించలేదని అని అన్నారు.గతంలో 80 ఓట్లతో గెలిచిన మీరు నేడు 29 ఓట్లతో గెలిచి జబ్బలు చరుచుకోవడం మీ అసమర్థతకు నిదర్శనం అని అన్నారు. దాదాపు 40 లక్షల పైచిలుకు ఖర్చుపెట్టి అక్రమాలతో గెలిచినా మీది గెలుపు కాదని నైతికంగా విజయం మాదే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్, సీనియర్ నాయకులు గురిజాల అజయ్ కుమార్, చీదిరాల భరత్ రెడ్డి, మద్దినేని లక్ష్మణరావు, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్‌లో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-మంగళగిరి : ద్వారకా నగర్‌లోని నల్ల గొర్ల పిచ్చయ్యకు చెందిన పురిల్లు ప్రమాదపు శాత్తు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధమై కుటుంబం నిరాశ్రయులయ్యారు. శనివారం రాత్రి పొయ్యి మీద వంట చేసుకునే సమయంలో పొయ్యిలోని నిప్పురవ్వలు ఇంటికి అంటుకొని ప్రమాదవశాస్తు ఇల్లు దగ్ధమైంది. పిచ్చయ్య గొర్రెల కాపరిగా జీతంకు పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటాడు. అగ్ని ప్రమాదంతో ఇంటితోపాటు సామాగ్రి, వస్త్రాలు అన్ని దగ్ధం అవడంతో నిరాశ్రయులయ్యారు. సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఆస్తి నష్టం జరిగింది. బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన తహాశీల్దార్ దీంతో సమాచారం తెలుసుకున్న తహాశీల్దారు జీవీ రామప్రసాద్ ఆదివారం దగ్ధమైన నివాస గృహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం అందజేయటానికి కలెక్టర్ దృష్టికి, ఇంటి నిర్మాణం కోసం గృహ నిర్మాణ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటి నిర్మాణంకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు, వీఆర్వో రాజ్యలక్ష్మి, యదుల్లా తదితరులు పాల్గొన్నారు.

జానపద కళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-తెనాలి : అభ్యు దయ కళాసమితి, బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్, తెనాలి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జా తీయ జానపద కళ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వ హించారు. తెనాలి గాంధీనగర్ బొల్లిముంత ఫౌండేషన్ ప్రాంగణంలో ప్రారంభమ య్యాయి. కన్వీనర్ బొల్లిముంత కృష్ణ స్వాగతం పలుకుతూ జానపద కళారూపాల సదస్సు రెండు రోజుల పాటు నిర్వహిస్తారని చెప్పారు. విద్యా కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, జానపద కళలు పూర్వం నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయని, కాని వాటికి తగిన ప్రోత్సాహం లేదన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ, జానపద కళలు అంతరించిపోకుండా వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం అందరూ చేయాలన్నారు. కోలాటం, చెక్కభజన గురువు సనకా ప్రసాద్ (అత్తోట) వాటి పూర్వోత్తరాలను వివరించారు. సాహితీ జానపద విశ్లేషకులు పాతూరి సుబ్రహ్మణ్య కవి మాట్లాడుతూ, నేడు జానపదానికి దూరంగా జనపదం వుందని జానపద కళలను ప్రజలు ఆదరించాలని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యంవి రఘునాధరావు జానపద కళా రూపాలు వంద వరకు వున్నాయని వాటిని వివరించారు. హరికథా భాగవతారిణి బెజ్జంకి నాగమణి మాట్లాడుతూ, బుర్రకథ, పిచ్చిగుంటల కథ, యానాది బాగవతం గతంలో గ్రామ గ్రామాన ప్రదర్శనలు జరుగుతూ వుండేవని, బుర్రకథ మినహా అవి కనిచూపు మేరలో కనిపించడం లేవని చెప్పారు. నటి వాల్మీకి విజయలక్ష్మి, గాయకురాలు శారదా చలపతి, లక్ష్మీజ్యోతి, శివకు మారి, విజయదుర్గ, సర్దేన శ్రీనివాసరావు, యర్రు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎపీఎన్జీవో మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీఎన్జీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఈనెల 21,22 తేదీల్లో జరగనున్న 21వ రాష్ట్ర మహాసభలకు మంగళగిరి యూనిట్ నుండి ఉద్యోగులందరూ హాజరై జయప్రదం చేయాలని ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ మంగళగిరి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, బాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగబ్రహ్మం ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు.

రౌడీ షీటర్లకు సీఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : రౌడీ షీటర్లు ఎవరైనా హద్దు మీరీ ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎప్పటికప్పుడు మీపై ప్రత్యేక నిఘా విభాగం పర్యవేక్షిస్తుందని, ఎవరి పనులు వారు చేసుకుని సకాలంలో ఇంటికి చేరుకోవాలని నందిగామ సిఐ హనీఫ్ అన్నారు. ఆదివారం ఉదయం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ మాట్లాడుతూ రౌడీ షీట్ ఓపెన్ అయినందుకే మీరు ఇక్కడికి వస్తున్నారు. రౌడీ షీటర్లు జాగ్రత్తగా ఉండాలి మీపై నిఘా పెంచాం ఏదైనా గొడవల్లో కానీ గొడవలు పక్కన నించున్న గొడవలు ప్రోత్స హించిన కానీ మీపై కఠినచర్యలు తప్పవనీ హెచ్చరించారు. అర్ధరాత్రి సమయంలో బయట కనిపిస్తే మాత్రం ఊరుకునే పరిస్థితి లేదనీ, అలాగే సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లను గుర్తించి డిసెంబర్ నెలలో రౌడీషీట్ నుండి వారిపేర్లు తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పండు దొర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No.2066/2019

Between :
Peram Srinivasa Reddy,
S/o. Koti Reddy, D.No. 41-20/5-19/1,
Kalpana Printers Road, Krishnalanka,
Vijayawada - 520013. - Plaintiff
And
Puli pulla Reddy, S/o. Pulla Reddy,
D.No. 76-17/1-69, Sithareddy Nagar,
Bhavanipuram. Vijayawada - 520012.
- Defendent

వాది రూ. 13,88,800/- ప్రతివాదినుండి రాబట్టుకునే నిమిత్తము పై నెంబరు దావా వేసియున్నారు. కనుక మీరు ది. 4-9-2023 ఉదయం 10.30ని॥లకు స్వయముగాగాని, ప్లీడరు ద్వారాగానీ పై నెంబరు కోర్టులో హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమందు అవాజ్యమును విమర్శచేసి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.ఎస్.ఖలీద్, బి.కాం, బి.ఎల్, న్యాయవాది,
డోర్ నెం. 54-18-39, రోడ్డు నెం.1,
రేడియోకాలనీ, ఐటిఐ కాలేజీ రోడ్డు,
విజయవాడ - 520008.
సెల్ : 9392111319.